# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 16 ఆగస్టు 2024 | పేజీలు 8




గురువారం రాత్రి వరకు మ్యాప్స్ కన్‌స్ట్రక్షన్ మూడవ అక్రమ నిర్మాణం రాత్రి 10 గం.కు ఇలా..

# అదిరిందబ్బా..! "హైడ్రా" దెబ్బ..!

## అక్రమార్కులపై "హైడ్రా" అష్టదిగ్బంధనం..

## కనికరించేదే లేదు..కబ్జాచేస్తే ఊరుకునేది లేదు..!

## 'హైడ్రా' కమిషనర్ ఏవి రంగనాథ్ కబ్జాదారులకు హెచ్చరిక..



ఎర్రకుంట కబ్జా కూల్చివేతలపై బీజేపీ నేతల ప్రెస్‌మీట్..

మాధవ్ పత్తి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 15:**

హైడ్రా అష్టదిగ్బంధనంతో అక్రమార్కులు కొట్టుమిట్టాడుతున్నారు.. అక్రమ నిర్మాణాలను కాపాడుకునేందుకు మార్గాలను వెతికినా ప్రయోజనం శూన్యం.. మరోవైపు రోజు రోజుకు "హైడ్రా" పటిష్ఠత..! అదనంగా బలమైన టీమ్ నిర్మితం కావడం.. అటు రాజకీయ నేతల్లోనూ, ఇటు వాళ్ళను నమ్ముకున్న అక్రమార్కుల్లోనూ అసహనం మొదలైంది.. అధికారులుగా తాము చెప్పిందే వేదం అన్న చందంగా..! సంబంధిత అధికారులు ఇప్పటికే చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సహకరించిన వారిపై కూడా..! 'హైడ్రా' కమిషనర్ క్షేత్రస్థాయిలో దృష్టి సారించినట్లు సమాచారం.. తెలంగాణ స్వ రాష్ట్ర సాధన ప్రజలకు ఏమేరకు ఉపయోగ పడిందో కానీ..! ఈ పదేళ్ళలో నేతలు, కొందరు అధికారులే కుబేరులు అయినట్లు విమర్శకుల వాదన..! ఏసీబీ సోదాల ద్వారా నోట్లకట్టలతో బయటపడుతున్న నిజాలు..! ఎర్రకుంట లాంటి చెరువులకు తప్పుడు ఎన్‌ఓసిలు..! బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూములు హైకోర్టు పరిధిలో ఉన్నప్పటికీ.. ధరణీ రిజిస్ట్రేషన్‌లు, పట్టా పాసు బుక్కులు జారీ, నాలా కన్వర్శన్‌లలో రెవెన్యూ యంత్రాంగం కీలక పాత్రపై విమర్శలు.. భూ మాపియాపై ఎవరిని నిందించాలి..? అధికారులనా..? అక్రమార్కులనా..? బాచుపల్లి ఎర్రకుంట చెరువులో ఆక్రమణలపై తప్పెవరిది..? ఎన్‌ఓసి జారీచేసిన ఎమ్మార్వోదా..? సైట్ వెరిఫికేషన్ చేసిన అధికారులదా..? అందుకు సిఫార్సులు చేసిన నేతలదా..? బాధ్యులపై చర్యలు ఉంటాయా..? కూల్చివేతలతోనే సమాధి అవుతాయా..?

-2లో



ఎర్రకుంటలో హైడ్రా కూల్చివేతలు గురువారం సాయంత్రం 6 గం.కు..

- తెలంగాణ ముఖ్యమంత్రి ఆలోచనతో "హైడ్రా" ఏర్పాటు నిర్ణయంపై సర్వత్రా హర్షాతిరేకాలు..
- హైడ్రా చైర్మన్‌గా సీఎం రేవంత్‌రెడ్డికి..! కమిషనర్ ఏవి రంగనాథ్‌కి ప్రజల అభినందనలు..
- బాచుపల్లి తహశీల్దార్ నిర్వాకం ఎర్రకుంట చెరువులో తప్పుడు సర్వే నివేదికతో ఎన్‌ఓసి..
- ఎమ్మార్వో ఎన్‌ఓసితో అక్రమార్కులకు సులభతరంగా అనుమతులు లభ్యం..
- 2023 ఆగష్టు నెలలో ఎన్‌ఓసి జారీచేసిన బాచుపల్లి ఎమ్మార్వో..
- 2023 సెప్టెంబర్ 13న నిజాంపేట్ కార్పొరేషన్ నుండి టిజి-బిపాస్ అనుమతులు పొందిన వైనం..
- సర్వే నెం.48,49 లు చూపిస్తూ ఎన్‌ఓసి జారీ తద్వారా 3 నిర్మాణ అనుమతులకు దారి సుగమం..
- ప్రగతి నగర్ ఎర్రకుంట చెరువులో 1450 గజాలకు పర్మిషన్‌లు తీసుకున్న మ్యాప్స్ కన్‌స్ట్రక్షన్స్..
- మరో రెండు నిర్మాణాలు కూడా కూల్చివేతల జాబితాలో ఉన్నట్లు సమాచారం..



పసిపిల్లలలో సైతం పొంగిపొర్లుతున్న జాతీయతా భావం.. 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో చిన్నారుల చేతుల్లో సైతం రెపరెపలాడుతున్న జాతీయ పతాకం.. నేను సైతం అంటూ త్రివర్ణ పతాకంతో తన బుల్లి కారులో జెండా వందనానికి బయలుదేరిన రేపటి పౌరుడు.. కుత్బుల్లాపూర్ సూరారం డివిజన్ శ్రీరామ్ నగర్‌లో ఓ చిన్నారి చిత్రం..

పెన్ పవర్ న్యూస్, జీడిమెట్ల, ఆగష్టు 15:

# ఆధునిక సాంకేతికతతో.. ధర్మశాల భవన సముదాయం..

## హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే చేతులమీదుగా ప్రారంభం..

- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలి..
- వివాదాలకు తావు లేకుండా న్యాయబద్ధమైన తీర్పులు ఇవ్వాలి..
- న్యాయం అనేది సులభంగా ప్రజలందరికి చేరువలోకి రావాలి..
- కోర్టు ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించాలని చీఫ్ జస్టిస్ సూచించారు..



-3లో

# అదిరిందబ్బా..! "హైడ్రా" దెబ్బ..!


ఎర్రకుంట కబ్జాలో..! తహశీల్దార్ ఎన్ఓసీ కీలకం..!!


కలెక్టర్ సారూ..! ఎర్రకుంట చెరువును కాపాడండి..!


పెన్ పవర్ తెలంగాణ రౌండప్
కుత్బుల్లాపూర్‌లో..! 'హైడ్రా' పంజా..!


కుత్బుల్లాపూర్‌లో..! 'హైడ్రా' పంజా..!


ఎర్రకుంట చెరువులో రెండవ నిర్మాణం కూల్చివేత ప్రక్రియలో హైడ్రా..


ఎర్రకుంటలో మొదటి బిల్డింగ్ నేలమట్టం దృశ్యం..

హైడ్రా..హైడ్రా..హైడ్రా..! ఇప్పుడు గ్రేటర్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా అందరి నోట హైడ్రా చర్చనీయాంశంగా మారింది.. "హైదరాబాదు డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్"(హైడ్రా)తో.. అక్రమార్కులకు ఊపిరాడటం లేదు అనడంలో అతిశయోక్తి కాదు.. అటు అధికార పార్టీ అయినా..! విపక్ష నేతలకైనా 'హైడ్రా' కంటిమీద కునుకు లేకుండా చేస్తోందని.. కొందరు రాజకీయ పార్టీల నేతలు సహనం కోల్పోయి హైడ్రా కమిషనర్‌పై చేస్తున్న ఆరోపణలే నిదర్శనం..! హైడ్రాను లేకుండా చేసేందుకు ప్రయత్నాలకు సీఎం కళ్ళెం వేసినట్లు సమాచారం.. మరికొందరు ముఖ్యమంత్రి సిఫార్సులకు అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించినా..! సీఎం రేవంత్‌రెడ్డి దగ్గరకు రానివ్వడం లేదని సమాచారం.. ఏది ఏమైనప్పటికీ రోజు రోజుకు "హైడ్రా" పటిష్ఠంగా తయారవుతుందని మాత్రం తెలుస్తోంది..హైడ్రా అష్టదిగ్బంధనంలో అక్రమార్కులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. ప్రజల ఆదరణ పొందిన "హైడ్రా" నిరంతరంగా కొనసాగాలని కోరుకుంటున్నారు..

- మొదటి పేజీ తరువాయి

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బుధవారం హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ పర్యటన ఒక ప్రత్యేకతను సంతరించుకుంది..! కొన్ని గంటల వ్యవధిలోనే సర్వే నెం.134 ఎర్రకుంట చెరువులోని అక్రమ నిర్మాణాలపై "హైడ్రా" కూల్చివేతలకు పూనుకుంది.. ఈ వ్యవహారం అక్రమార్కులకు దడపుట్టిస్తుండగా..! కబ్జాల విషయంలో ప్రభుత్వ చర్యలపై సానుకూలత వ్యక్తమవుతోంది.. అంబరాన్ని అంటిన బహుళ అంతస్తులను చిటికెలో నేలపాలు చేస్తున్న యంత్రాలు.. హైడ్రా దెబ్బతో అక్రమార్కులకు దడపుట్టిస్తుంది.. గత ప్రభుత్వంలో కొందరు తప్పుడు నేతల సిఫార్సులకు ఎర్రకుంట చెరువు కబ్జాలో బహుళ అంతస్తులు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.. అందరినీ తప్పుపట్టలేము కానీ..! కొందరు రెవెన్యూ అధికారులపై మాత్రం "హైడ్రా" నిఘా పెంచాలని ప్రజలు కోరుకుంటున్నారు.. బాచుపల్లి ఎమ్మార్వో ఎన్‌ఓసి జారీతో ఎర్రకుంటకు ఎసరు పెట్టారు.. ఇలాంటివి బయటకు రానివి ఘటనలు ఉండవచ్చు అలాంటి వాటిపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు..

## సీఎం రేవంత్‌రెడ్డి మహా యజ్ఞం.. ఏవి రంగనాథ్ చిత్తశుద్ధి..

బెంగుళూరు తరహాలో నీటి సంక్షోభం ఏర్పడక ముందే..! తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా శ్రేయస్సుకై "హైడ్రా" ఏర్పాటు నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు..! హైడ్రా కమిషనర్‌గా ప్రత్యేక అధికారాలను కల్పిస్తూ, ఏవి రంగనాథ్ ఐపీఎస్‌ను ఎంపిక చేయడం.. హైడ్రాకి ఛైర్మన్‌గా స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉండటం.. ఎలాంటి ఆటంకం లేకుండా సవ్యంగా సాగిపోతుంది.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తూచా తప్పకుండా బాధ్యతలు నిర్వర్తించడం మరో ముఖ్య కారణం.. బుధవారం కబ్జాలను పరిశీలించిన వెంటనే, సత్వర నిర్ణయాలతో అదే రోజు మిడ్‌నైట్‌లో కూల్చివేతలు ప్రారంభించడం అంత సులభంకాదు.. అయినప్పటికీ 78వ స్వతంత్ర దినోత్సవం రోజునే ఎర్రకుంటకు విముక్తి కల్పించి పరిరక్షించే దిశగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ చర్యలు చేపట్టారు..

## ఎమ్మార్వో ఎన్‌ఓసి.. మ్యాప్స్ కన్‌స్ట్రక్షన్ అత్యుత్సాహం..

ఎర్రకుంట కబ్జాలో తహశీల్దార్ సహకారం, మ్యాప్స్ కన్‌స్ట్రక్షన్ అత్యుత్సాహమే కనిపిస్తుందని నిజాంపేట్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ మీడియాతో ప్రస్తావించారు.. ఎర్రకుంట చెరువు కబ్జాపై మీడియా మిత్రుల సహకారంతో పలుమార్లు ఫిర్యాదు చేసినా..! గత ప్రభుత్వం పట్టించుకోలేదని, సంవత్సర కాలంగా చేసిన పోరాటానికి నేడు ఫలితం లభించిందని సతీష్ హర్షం వ్యక్తం చేశారు.. ఒక ప్రభుత్వం సమర్థవంతమైన అధికారికి ప్రత్యేక అధికారాలు కల్పిస్తే, ఏరకమైన ఫలితాలు ఉంటాయో ఎర్రకుంట చెరువు ఆక్రమణల కూల్చివేతలు నిదర్శనమని బీజేపీ నేత ఆకుల సతీష్ అన్నారు.. "హైడ్రా" ఛైర్మన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కమిషనర్ రంగనాథ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. "మ్యాప్స్ కన్‌స్ట్రక్షన్ సంస్థకు" చెందిన మూడు భారీ నిర్మాణాల్లో గురువారం రాత్రివరకు రెండు నేల మట్టం చేయగా.. మరో నిర్మాణంలో కూల్చివేతలు కొనసాగుతున్నాయని అన్నారు.. ఎర్రకుంట చెరువులో మొత్తం ఐదు అక్రమ నిర్మాణాలు ఉన్నట్టు తెలిపారు..


ఎర్రకుంట చెరువుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గేటు..ఫైల్ ఫోటో..


ఎర్రకుంట చెరువులో బుధవారం రాత్రి (గురువారం) మిడ్‌నైట్ 2 గం.కు హైడ్రా చర్యలు షురూ..


గురువారం ఉదయం ఎర్రకుంటలో కూల్చివేతల ప్రక్రియ..

# ఆధునిక సాంకేతికతతో.. ధర్మశాల భవన సముదాయం..

## హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే చేతులమీదుగా ప్రారంభం..





- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలి..
- వివాదాలకు తావు లేకుండా న్యాయబద్ధమైన తీర్పులు ఇవ్వాలి..
- న్యాయం అనేది సులభంగా ప్రజలందరికి చేరువలోకి రావాలి..
- కోర్టు ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించాలని చీఫ్ జస్టిస్ సూచించారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 15:** మేడ్చల్ జిల్లా కూకట్ పల్లి, బాలానగర్, రంగారెడ్డి జిల్లాకు సంబంధించి శేరిలింగంపల్లి సివిల్, ఫ్యామిలీ, క్రిమినల్ విభాగాలకు సంబంధించి ఈ – సేవతో కూడిన ఆధునిక సదుపాయాలతో కూకట్పల్లి కైత్లాపూర్‌లో నిర్మించిన ధర్మశాల భవన సముదాయాన్ని తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు విచారణ జరగని కేసుల సంఖ్యా 42 వేల పైచిలుకు ఉన్నందున వాటిని పరిష్కరించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించే యోచనతో, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.. పారదర్శకంగా, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా న్యాయబద్ధమైన తీర్పులు ఇవ్వాలని కోరారు. నూతనంగా నిర్మించిన కోర్టును తమ సొంత ఇంటిలా భావిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. న్యాయం అనేది ప్రజలందరికి చేరువలోకి రావాలని కోరారు. పాత కేసులు మొదలు కొని రోజువారీ కేసులను డిజిటలైజేషన్ చేసి భద్రపరచాలని అన్నారు. కోర్టు ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించడానికి మనమందరం కృషి చెయ్యాలని హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే కోరారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డి, జస్టిస్ శ్యామ్ ఖోస్, జస్టిస్ అభినందన కుమార్ శావిలి, జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ బాల భాస్కర్, జస్టిస్ శశిధర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మొహంతి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..







# కొద్దిపాటి వర్షానికే జలమయమైన రోడ్లు..

## వాగులను తలపిస్తున్న వీధులు..



సూరారం కాలనీలో వరదలో కారు..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఆగష్టు 15** గురువారం సాయంత్రం కురుస్తున్న కొద్దిపాటి వర్షానికి సూరారం కాలనీలోని పలు రోడ్లు వాగులను తలపింప చేసావి. రోడ్డుపై నీళ్లు వెళ్లడానికి సైడ్ కాలువలు సరిగా లేకపోవడం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా నిర్మాణం కాకపోవడంతో వర్షానికి కురిసిన నీళ్లు అంతా రోడ్లపైనే చేరుకోవడంతో పాదదారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ లో ఉన్నప్పటికీ కనీస సదుపాయాలు రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఇప్పటికీ లేకపోవడం సిగ్గుచేటనీ, ఇప్పటికైనా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు తక్షణమే వేసి స్థానికులకు కనీస సౌకర్యాలు అందజేయాలని వారు కోరుతున్నారు



- సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరణ..
- అతిథులను ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు..
- నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రతి విద్యార్థి పై సగటున రూ.లక్ష వరకు వెచ్చిస్తున్న ప్రభుత్వం..
- జిల్లాలో రెండు విడతల్లో రూ.17.81 కోట్లు పంట ఋణమాఫీ ద్వారా 3094 మంది రైతులకు లబ్ధి..
- ప్రతిభావంతులైన జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు..
- డి.ఆర్.డి.ఏ. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రోడ్డు రవాణా సంస్థ..
- తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థ, పౌర సరఫరాల శాఖ ప్రదర్శనలు ఏర్పాట్లు..



# మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో..

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

## జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి..







**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 15:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమీకృత భవన సముదాయం (ఐడిఓసి)లో ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.. జాతీయ గీతంతో పాటు నూతన తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమము ద్వారా ప్రజల వద్ద నుండి అభయహస్తం పథకంలో భాగంగా దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూరుతున్నాయని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద రాష్ట్ర బాలికలు మహిళలు మరియు ట్రాన్స్‌జెండర్‌లు ప్రభుత్వ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పొందుతున్నారని తెలిపారు. 'అభయహస్తం' పథకంలో భాగమైన 'మహాలక్ష్మి' పథకం ద్వారా 500 రూపాయల రాయితీపై..! వంట గ్యాస్ సిలిండర్ సరఫరా పథకానికి జిల్లాలో అర్హులైన 74,457 మంది లబ్దిదారులకు, ఇప్పటి వరకు లక్ష 1,72, 393 సిలిండర్లను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు..

జిల్లా పౌర సరఫరా సంస్థ ద్వారా 2023-24 యాసంగి పంట కాలంలో 12 ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా ఒక లక్షా 40 వేల 471 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేసి 30 కోట్ల 94 లక్షల రూపాయలను 2 వేల 554 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరిగిందని పేర్కొన్నారు. 'గృహజ్యోతి' పథకం కింద జిల్లాలో అర్హులైన 2 లక్షల 33 వేల 515 మంది లబ్దిదారులకు ప్రతినెలా 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా సరఫరా చేయటం వలన వారు ఇప్పటి వరకు సుమారు 50 కోట్ల 12 లక్షల రూపాయల ఆర్థిక ప్రయోజనం పొందారని, జీడిమెట్ల, ఉప్పల్, హబ్సిగూడ, సైనిక్ పురి, కీసర డివిజన్ కార్యాలయములలో కంట్రోల్ రూమ్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు..

మిగతా 5లో..

### ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణకై.. అమ్మ ఆదర్శ పాఠశాలలు..

మేడ్చల్ జిల్లాలోని 505 ప్రభుత్వ పాఠశాల్లో 89 వేల 534 మంది విద్యార్థులు ఉండగా..! జిల్లాలో వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 30 గురుకుల పాఠశాలల్లో పదివేల 58 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు.. ఈ విద్యార్థులందరికి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం ప్రతి విద్యార్థిపై సగటున రూ.1 లక్ష వరకు వెచ్చిస్తుందని, జిల్లాలోని గురుకుల పాఠశాలలలో నూతనంగా 136 మంది ఉపాధ్యాయులను నియమించినట్లు ఎమ్మెల్సీ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో “అమ్మ ఆదర్శ పాఠశాల” కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదలలో భాగంగా విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లకు సంబంధించిన పనులను సుమారు 12 కోట్ల రూపాయల ఖర్చుతో పూర్తి చేశామని అన్నారు..



# మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో.. ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..







విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఎంతగానో అలరింప చేశాయి.. జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలికలు) మేడ్చల్ జిల్లా బాలికల నృత్యా ప్రదర్శన, ఇతిహాస్ కే మే అయినా హెూ అనే పాటలకు ఎం.జె.పి. ఉప్పల్ విద్యార్థులు, వందనాలు వందనాలు వీరులకు అనే పాటకు గవర్నమెంట్ హై స్కూల్, మౌలాలి విద్యార్థులు, దేశ రంగీలా అనే పాటలకు జిల్లా పరిషత్ హై స్కూల్ తూముకుంట విద్యార్థులు, జయహెూ జయహెూ అనే పాటకు గుండ్ల పోచంపల్లి విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఎంతగానో అలరించాయి. కలెక్టరేట్ ప్రాంగణంలో వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రాథమిక విద్యపై ప్రాముఖ్యత తెలియజేయుటకై పాఠశాల విద్యా శాఖ, వ్యవసాయంలో ఏ పంటలు ఏ సీజన్లో వేస్తే అభివృద్ధి చెందుతారు అనే అవగాహన పెంపొందించేందుకు గాను వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ప్రజలు సద్వినియోగపర్చుకోవడానికి డి.ఆర్.డి.ఏ., తెలంగాణ రాష్ట్ర రోడ్డు రోడ్డు రవాణా సంస్థ, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థ, పౌర సరఫరాల శాఖలు ప్రదర్శనలు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు గౌతమ్ పొట్రు, అదనపు కల్లెక్టరు (లోకల్ బాడీస్) రాధిక గుప్తా, అదనపు కల్లెక్టరు (రెవిన్యూ) విజయేందర్ రెడ్డి, డిసిపి కోటి రెడ్డి తోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగం అభివృద్ధి.. రైతుసంక్షేమానికి రైతు రుణమాఫి..

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచడానికి, వ్యవసాయరంగ అభివృద్ధి, రైతుల సంక్షేమాన్ని మెరుగుపరచడానికి ప్రభుత్వం 'పంట ఋణమాఫీ పథకం' క్రింద అర్హులైన రైతు కుటుంబాలకు 2 లక్షల రూపాయలు వరకు ఋణమాఫీ చేశామని అన్నారు.. జిల్లాలో రెండు విడతలలో 17.81 కోట్ల రూపాయల పంట ఋణాలను మాఫీ చేయటం ద్వారా 3094 మంది రైతులకు లబ్ది చేకూరినట్టు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ప్రవేశపెట్టిన 'రైతుభీమా పథకం' ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో చనిపోయిన 545 మంది రైతుల కుటుంబాలకు 27 కోట్ల 25 లక్షలు రూపాయలను నేరుగా వారి నామినీల బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరిగిందని అన్నారు. యువతలో నైపుణ్యాలు అభివృద్ధి చేసే ఉద్దేశంతో జిల్లాలో టాటా కంపెనీ వారి సౌజన్యంతో పారిశ్రామిక శిక్షణా సంస్థలను ఆధునీకరించడం జరుగుతున్నదనీ, ఇందుకుగాను జిల్లాలోని అల్వాల్, మేడ్చల్ మరియు శామీర్పేట్ ఐఐటీలను ఎంపిక చేసి అందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడం జరిగుతుందని చెప్పారు..



## స్వచ్ఛదనం..పచ్చదనం.. వనమహెూత్సవం..

'స్వచ్ఛతనం-పచ్ఛదనం' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5వ తేది నుండి 9వ తేది వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరుచుకుని, పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ వన మహెూత్సవంలో భాగంగా అన్నిశాఖల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎమ్మెల్సీ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా దేశ సరిహద్దుల్లో కాపలాకాస్తున్న సైనికులకు, దేశ పౌరులకు అంతర్గత భద్రతను కల్పిస్తున్న పోలీసులకు మరోసారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన జిల్లా అధికారులు, సిబ్బందికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందజేసారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి సామూహిక కార్యచరణ ద్వారా నిరంతరం కృషి చేస్తూ ఉన్నత స్థాయిలో నిలపడానికి అధికారుల సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు..

# ఆర్ష స్కూల్ అఫ్ లెర్నింగ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్ట్ 15** యాప్రాల్ రాక్ గార్డెన్ లోని ఆర్ష స్కూల్ అఫ్ లెర్నింగ్ లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైమానిక దళానికి చెందిన కెప్టెన్ ఆశ జ్యోతిర్మయి, హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు . కార్యక్రమానికి ముందు అమరులైన సైనికులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కెప్టెన్ ఆశ జ్యోతిర్మయి మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం ఏర్పాట్లు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూసాక, చిన్ననాటి రోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. రక్షణ దళంలో ఉంటూ దేశం కోసం సేవ చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. న్యాయవాది సుంకర నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు దేశం పట్ల గౌరవం, ప్రేమ బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఏ విధంగానైతే గౌరవప్రదంగా జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్నామో అదే విధంగా వేడుకలు పూర్తైన తరువాత పునర్వినియోగించలేని జెండాలను సేకరించి గౌరవప్రదంగా ఖననం చేయాలన్నారు. స్కూల్ చైర్మన్ ఖాజా అనిల్ కుమార్ మాట్లాడుతూ అమరవీరులను స్మరించుకుని వారు కలలుగన్న ఆదర్శ భారతదేశాన్ని నిర్మించుకొనే ప్రయత్నంలో అందరం భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కాజా సాయి ఫణింద్ర, ప్రిన్సిపల్ చిత్ర భట్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ శంకరచారి, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో.. ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..





**దుండిగల్,పెన్ పవర్, ఆగష్టు 15:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని పురపాలక కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.. సందర్భంగా జాతీయ జెండాను మున్సిపల్ చైర్ పర్సన్ సుంకరి క్రిష్ణవేణి ఆవిష్కరించారు.. జెండా ఆవిష్కరణ అనంతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ, యంఆర్వో మతీన్, కౌన్సిలర్లు వనితా బుచ్చిరెడ్డి, నవితా శ్రీనివాస్ రెడ్డి, ఆర్.వో సునంద, మరియు మున్సిపల్ రెవెన్యూ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## గాజులరామారంలో త్రివర్ణ పతాకా ఆవిష్కరణ..

కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నేత కూన శ్రీనివాస్ గౌడ్..





**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఆగష్టు 15:** 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గాజులరామారంలోని మహంకాళి ఆలయం, స్థానిక ప్రాథమిక పాఠశాలల వద్ద కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నేత కూన శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ.. ఆయన ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇంద్రసేన రెడ్డి, రాజిరెడ్డి, ఇంద్రసేన గుప్తా, శ్రీరాములు, యాంసాగర్, వర్మ, వెంకట్ రెడ్డి, ఋషి కుమార్, విద్యాసాగర్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయు క్యాంపస్‌లో ఘనంగా 78వ ఇండిపెండెన్స్ డే వేడుకలు.





**కూకట్‌పల్లి, పెన్ పవర్, ఆగష్టు 15:** దేశం మనకు ఏమి ఇచ్చింది అని కాకుండా దేశానికి మనం ఏమి ఇచ్చామనే ఆలోచన ప్రతి ఒక్కరూ చేయాలని జేఎన్‌టీయు ప్రిన్సిపాల్ జివి నర్సింహా రెడ్డి విద్యార్థులకు సూచించారు.. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీలో పతకావిష్క రణ చేశారు.. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా.యం.పద్మావతి, యూనివర్సిటీ ఎన్ఎస్ ఎస్ కోర్డినేటర్‌లు డా.శోభరాణి, కాలేజీ జా యింట్ రిజిస్ట్రార్ మాధవ రెడ్డి, యూనివర్సిటీ అధికారులు, సిబ్బంది పతాకా విష్కరణ లో పాల్గొని వందన సమర్పణ చేశారు.



# ఘనంగా సెరినిటి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్ ,ఆగష్టు 15**
నాగారం మున్సిపాలిటీలో ని సెరినిటి పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.
ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని, అలాంటి మహనీయులు ఆశయాలను పాటిస్తూ భావితరాలకు మార్గనిర్దేశకుల గా నిలవాల్సిన అవసరం ఉందని నాగారం సెరినిటి పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఉత్తేజ్ పూర్వకమైన దేశభక్తి గేయాలతో, విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులకు పిల్లలకు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ముఖ్య కార్యదర్శి నోముల వసంత, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






# ఘనంగా కేక్యూ సెలూన్ ను ప్రారంభించిన.. హీరో సుధీర్ బాబు





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్టు 15**
ప్రముఖ సినీ కథానాయకుడు సుధీర్ బాబు కాప్రాలో సందడి చేశారు. ఓ సెలూన్ ఓపెనింగ్ కార్యక్రమానికి వచ్చిన హీరో సుధీర్ బాబు గురువారం కాప్రా సైనిక్పురికి రావడంతో ఆయనను చూసి అభిమానులు కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా కాప్రాలో ఏర్పాటు చేసిన కేక్యూ సెలూన్ ను ఆయన ఘనంగా ప్రారంభించారు. దేశంలోనే కంప్లీట్ ఫ్యామిలీ లగ్జరీ సెలూన్ గా పేరుగాంచిన కేక్యూ సెలూన్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని సుధీర్ బాబు అన్నారు. నిర్వాహకులు, మా మిత్రులైన మునీర్ ఎస్.కె, ప్రియా ఎస్.కె లను అభినందించి ఆల్ ది బెస్ట్ చెప్పారు. వారు భవిష్యత్తులో నగరంలో మరిన్ని బ్రాంచులు ఏర్పాటు చేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుత తరుణంలో అందానికి చాలా ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సినీ నటులు వారి అందానికి మేయింటేనెన్స్ కు ఇలాంటి బ్యూటీ సెలూన్ లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన పరిజ్ఞానంతో స్కిన్, హెయిర్, మేకప్, నెయిల్స్ అలంకరించి అందంగా తీర్చిదిద్దడంలో కేక్యూ సెలూన్ కు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. సెలూన్ తో పాటుగా బ్రైడల్ స్టూడియో ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. అనంతరం నిర్వాహకులు మునీర్ ఎస్.కె, ప్రియా ఎస్.కె మాట్లాడుతూ స్కిన్ హెయిర్ మేకప్ నెయిల్స్ అలంకరణతో పాటుగా నగరంలో ఎక్కడ అందుబాటులో లేని కొరియన్ ట్రీట్మెంట్, హైడ్రా ఫెషియల్స్ చేయడం మా ప్రత్యేకత అన్నారు. అలాగే అందరికీ అందుబాటులో ఉండే బడ్జెట్లో పెళ్లికూతుళ్లను అందంగా అలంకరించడంలో కూడా కె క్యూ సెలూన్ ది ప్రత్యేక స్థానం అన్నారు. మాది వ్యాపార దృక్పథం కాదని, అందంగా తీర్చిదిద్దడంలో అందుబాటులో ఉన్న అధునాతనమైన పద్ధతులను అందరికీ అందించాలన్నది కేక్యూ ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు.

# 9వ వార్డులో ఘనంగా మువ్వన్నెల పతాకం రెపరెపలు..





- **దుండిగల్ మున్సిపల్ 9వ వార్డులో జెండా ఆవిష్కరించిన కౌన్సిలర్ మహేందర్ యాదవ్..**
- **చిన్నారులతో కౌన్సిలర్ మహేందర్ యాదవ్..**

**దుండిగల్, పెన్ పవర్, ఆగస్టు 15:**
78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దుండిగల్ మున్సిపల్ 9వ వార్డ్ కౌన్సిలర్ బండారి మహేందర్ యాదవ్ వివిధ కాలనీలో జాతీయజండాను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పుణ్యఫలితమే ఈ స్వాతంత్ర వేడుకలు అన్నారు.. ఈ సందర్భంగా ఈయన వెంట శ్రీకాంత్ యాదవ్, బస్తీ నాయకులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొన్నారు.



# జంట సర్కిళ్లలో.. ఘనంగా పంద్రాగస్టు వేడుకలు..

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్..**

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఆగష్టు 15:**
78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్, గాజులరామారం మున్సిపల్ కార్యాలయాలలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ అహింసవాది, జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని నిర్మించడం వైపుగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది పనిచేసి వారి ఆశయ సాధనకై కృషిచేయాలన్నారు. అనంతరం విధి నిర్వహణలో అకుంఠిత



దీక్షతో ఉత్తమ ఉద్యోగులుగా సేవలు అందించిన పలువురు మున్సిపల్ సిబ్బందిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు మల్లారెడ్డి, నర్సింహా, ఇంజనీరింగ్ విభాగము అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ..

**ముఖ్య అతిథిగా జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్..**







**జీడిమెట్ల, పెన్ పవర్, ఆగష్టు 15:** సిపిఐ పార్టీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఐ డి పి ఎల్, రంగారెడ్డి నగర్, జగద్గిరిగుట్ట చివరి బస్టాప్, రాంకీ తదితర ప్రాంతాల్లో జాతీయ జండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ జగద్గిరిగుట్ట ఎస్ ఐ శంకర్, ఆటో యూనియన్, బిల్డింగ్ వర్కర్స్, చిరు వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఉమా మహేష్, మునిసిపల్ అధ్యక్షుడు ఏసురత్నం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి దుర్గయ్య ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీణ్, మున్సిపల్ అధ్యక్షుడు రాములు, ఏఐటీయూసీ నాయకులు చందు, రవి, రాము, రాజకుమార, సామెల్, జావేద్, జహంగీర్, శాఖ కార్యదర్శులు సుధాకర్, సహదేవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పలుచోట్ల జెండా ఎగరవేసిన బీఆర్ఎస్ నేత వారాల వినోద్..







**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఆగష్టు 15:** సురారం కాలని రాజీవ్ గృహకల్ప ఆటో స్టాండ్, జై బీం నగర్, మైత్రీ నగర్, సురారం ఆటో స్టాండ్ తదితర ప్రాంతాల్లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వరాల వినోద్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మికులకు ఏ సంవత్సరం వచ్చిన తను ఇవన్నీ అంటే ఉంటానని తెలిపారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప ఆటో స్టాండ్ అధ్యక్షుడు డి. రాజు యాదవ్, రవీంద్ర నాయక్, సుధాకర్, మైత్రీ నగర్ అధ్యక్షుడు అశోక్, జై బీం నగర్ అధ్యక్షుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బౌరంపేట్‌లో ఘనంగ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..


జిల్లా పరిషత్ పాఠశాలలో జెండా పండుగలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు..





- జెండా పండుగలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు..
- 16వ వార్డులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి..
- నాయకులు కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు..
- ఎస్‌వి. సురేందర్ రెడ్డి , బుచ్చిరెడ్డి, మురళీ యాదవ్ పాల్గొన్నారు..

**దుండిగల్, పెన్ పవర్, ఆగష్టు 15:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుండి విద్యార్థులతో కలిసి గ్రామ నాయకులు తిరంగా ర్యాలీని నిర్వహించారు. అనంతరం బౌరంపేట్ బస్టాప్‌లో, ఇందిరమ్మ కాలనీలో కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులతో కలిసి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం బౌరంపేట్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని గత సంవత్సరం10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు తన వంతుగా నగదు ప్రోత్సాహం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు కూడా స్వాతంత్ర్య సాధనకోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని తెలియజేసారు. అలాగే ఈ సంవత్సరం చదివే 10వ తరగతి విద్యార్థులు 10/10 గ్రేడ్ మార్కులు సాధించిన వారందరికీ కూడా తన వంతు అధిక నగదు ప్రోత్సాహం ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ డైరెక్టర్ సత్తిరెడ్డి, నాయకులు ఎస్‌వి. సురేందర్ రెడ్డి , బుచ్చిరెడ్డి, మురళీ యాదవ్ , రాజు గౌడ్, జంగా రెడ్డి, కృష్ణా రెడ్డి, రాంరెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, కామేశ్వరరావు, భూషణ్, బాబు, శ్యామ్, గోపాల్, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.


బౌరంపేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి..





బౌరంపేట్ సర్కారు బడిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదును అందజేస్తున్న కౌన్సిలర్..

# నిజాంపేటలో రెపరెపలాడిన మువ్వెన్నల జెండా..







దుండిగల్, పెన్ పవర్, ఆగష్టు 15: 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిజాంపేటలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ ఎం సి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులతో కలిసి నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, గీతాలాపన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలన ప్రదర్శలను వీక్షించి వారికి అభినందనలు తెలిపారు. నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు సహకరించిన కోలన్ బాల్ రెడ్డి, ప్రజాపతి, శివప్రసాద్, నర్సింహా, వాసవి కన్యక పరమేశ్వరి , గోకరాజు గంగరాజు కాలేజ్, సభ్యులను డిప్యూటీ మేయర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్, కార్పొరేటరాలు ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేంద్ర రావు, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.